

ఓం నమో భగవతే శ్రీరమణాయ



# రమణ భాస్కర

**(జువ్వలపాలెంలో శ్రీనాన్న గారి ప్రవచనము, 5-11-97)**

**ప్రియమైన ఆత్మబంధువుల్లారా,**

సముద్రం పేరు వినని వారు, భగవద్గీత గురించి తెలియనివారు ఉండరు. గీత సముద్రం అంత లోతుగా ఉంటుంది, అంత గంభీరముగా ఉంటుంది, అంత విశాలముగా ఉంటుంది, దీనిని గ్రంధరాజము అంటారు. వాసుదేవుడు యుద్ధ భూమిలో అర్జునుడిని నిమిత్తంగా పెట్టుకొని జీవకోటికి బోధించాడు. ఆ సముద్రంలో ఉప్పు ఉంటుంది కాని గీతా సముద్రంలో అంతా ఆనందమే, అంతా శాంతే. ప్రపంచంలో అన్ని పనులు అందరూ చేయరు. మన వంతుకు ఏ పని అయితే వచ్చిందో దానినే స్వధర్మము అంటారు. ఆ స్వధర్మాన్ని కనుక నీవు త్రికరణ శుద్ధిగా ఆచరిస్తే నీకు మోక్షం వస్తుంది అని చెప్పారు. రుచికోసం పని చేయకు, ధర్మం కోసం పనిచెయ్యి అని గీతలో చెప్పారు. రుచి వేరు, ధర్మం వేరు. బాహ్య ఆకర్షణలకు లోబడి కేవలము ఇంద్రియాలను సంతృప్తి పరచటంకోసం చేసేపని రుచి. అలా కాకుండా భగవదనుగ్రహం కోసం మన వంతుకు వచ్చిన పనిని రాగ ద్వేషములు లేకుండా త్రికరణ శుద్ధిగా చేయటం ధర్మం. శరీరం వచ్చింది కాబట్టి దీనిని సద్వినియోగం చేసుకోవాలి. ఈ శరీరం ఎంతో కాలం ఉండదు. అందువలన కాలాన్ని పాడుచేసుకోకూడదు. ఏదో ఒక దేహం వెళ్ళి పోయింది అని సంతోషించవద్దు. ఎంతకాలం అయితే మీకు ఉపాధి బుద్ధి ఉందో అంతకాలం ఉపాధులు వస్తూనే ఉంటాయి. ఈ ఉపాధిని కాల్చి బూడిద చేసినా మనలో ఉన్న ప్రకృతి గుణాలు నశించవు. ఇంకో ఉపాధి వస్తుంది కదా అందులో ఈ గుణాలు అన్నీ కంటిన్యూ అవుతాయి. శరీరం పోతే ఈ గుణాలు, వికారాలు పోతాయి అని అనుకోవద్దు. గురువును ఆశ్రయించి, భగవంతుని ధ్యానంచేసి, భగవంతుడు చెప్పిన మాటలను తీసుకొని సాధన చేస్తే సిద్ధి కలుగుతుంది. అప్పుడు ప్రకృతి గుణాలు నీకు దారి ఇస్తాయి. ఏ వికారములయితే మనలను పీడిస్తున్నాయో సత్పురుషుల సహవాసం చేసి వాటిని తొలిగించుకోమని చెప్పాడు.

భక్తి వలన దుఃఖంనశిస్తుంది. ఇప్పుడు మనకు ఉన్నది వ్యాపారభక్తి కాని మనకు నిష్కామభక్తి అవసరము, ప్రేమభక్తి అవసరము. నిష్కామభక్తివలన, ప్రేమభక్తివలన భగవంతుని అనుగ్రహానికి పాత్రులవుతాము. కామము, క్రోధము, లోభము ఇవి మూడు నరక ద్వారములు ఇవే మన చేత చెడ్డ పనులు చేయిస్తాయి. వీటిని సంతృప్తి పరస్తూ ఎవడూ వీటిని దాటలేడు నీకు ఉన్న దానిలో దానం చేయాలి. నీకు దానగుణం ఉంటే అది పుణ్య సంస్కారమును తీసుకొని వస్తుంది. మాయ అంతా కామక్రోధ లోభ రూపములో పెట్టాడు. మాయదారి ఇస్తేగాని మనం ఈశ్వరుని పొందలేము. నీ స్వరూప సుఖం నీకు తెలియకుండా ఏ ప్రకృతి గుణాలు అయితే అడ్డు వస్తున్నాయో వాటిలో నుండి విడుదల పొందటానికే సాధన. సాధన లేకుండా సిద్ధి కలుగదు, శాంతి కలుగదు. ఒకరూపాన్ని ధ్యానం చేయమంటున్నారు. ఆత్మను ధ్యానం చేయమంటున్నారు. మరి ఆత్మకు రూపం లేదు కదా

అంటున్నారు. రూపాన్ని ధ్యానం చేయమంటే ఆ రూపం దగ్గర ఉండిపోమని కాదు. రూపాన్ని ధ్యానం చేయగా చేయగా ఆరూపమే నిన్ను రూపంలేని స్థితికి తీసుకొని పోతుంది. నీకు నిజం తెలియకపోయిన నీవు ధ్యానం చేసే రూపానికి నిజం తెలుసు. అందువలన ఆ నిజం దగ్గరకు నిన్ను తీసుకొని పోయేవరకు అది నిన్ను వదలదు.

సముద్రం యొక్క లోతులలో నుండి కెరటాలుగా వచ్చేది, బుడగలుగా వచ్చేది అంతా ఆ నీరే. అలాగే ఈ సృష్టిలో మనకు కనిపిస్తున్న ఇన్ని రూపాలలో ఉన్నది భగవంతుడే అని భగవంతుడు మనకు తెలిసాక తెలుస్తుంది ముందు నీకు తెలియదు. సృష్టి అంతా భగవంతుడే అని అహంకారము బద్దలయ్యాక నీకు తెలుస్తుంది. వాసనాక్షయం అవ్వకుండా వస్తువు ఎరుకలోనికి వచ్చిన అది శాశ్వతం అవ్వదు. మరల మాయనిన్ను కప్పేస్తుంది. ఏ దేహంలో ఉండగా జీవలక్షణాలు అన్నీపోయి, ప్రకృతి వికారములు అన్నీ నశించి లోపల ఉన్న వస్తువు తానుగా వ్యక్తమయిందో, ఏ ఉపాధిలో ఉండగా జీవుడికి భగవదనుభవం కలిగిందో అప్పుడు ఆ దేహం శవం కాదు దేవాలయం అవుతుంది. ఈ దేహమే నేను అనే బుద్ధి ఉన్నంత కాలము నీవు ఎంత ప్రయత్నం చేసినా కోరికలు, వికారములు రావటం మానవు. పూజ, జపం, ధ్యానం చేసిన చేసినంత సేపు అవి ప్రక్కకు తప్పుకొంటాయి మరలా వచ్చేస్తాయి. మీలోఏబలహీనతలు ఉన్నాయో గుర్తించి సాధన చేసి వాటిని పోగొట్టుకోవాలి కాని గాలికి ఊదేస్తే అవి పోవు. గురువు అనుగ్రహం లేకుండా, భగవంతుని అనుగ్రహం లేకుండా చిన్న వాసననుండి కూడా మనం బయటకు రాలేము, మనలను బాధించే చిన్న తలంపు నుండి కూడా బయటకు రాలేము. అందువలన అజాగ్రత్త పనికిరాదు, అవినయం పనికిరాదు. బహుజాగ్రత్తగా ఉండాలి.

దేహం నేను ఉన్నాను అని చెప్పటం లేదు. దేహం లోపల ఉండి ఒకడు చెపుతున్నాడు. వాడే జీవుడు. వాడు ప్రతీ దేహంలోను మనకూడా వస్తాడు. వాడినేమనం బాగు చేసుకోవాలి. ఇప్పుడు మీకు జీవుడే నేనుగా వ్యక్తమవుతున్నాడు, అహంకారమే నేనుగా వ్యక్తమవుతోంది. దేవుడు మీకు నేనుగా వ్యక్తం కావటం లేదు. ఇప్పుడు మీకు ఏదైతే నేనుగా వ్యక్తమవుతోందో అది దేవుడు అనుకోవద్దు అన్నారు భగవాన్. దీనికి ఆచార్యులు వారు ఏమని చెప్పారు అంటే నీటిలో ప్రతిబింబించే సూర్యుడిని చూసి వాడే నిజమైన సూర్యుడు అనుకోవటం ఎటువంటిదో ఇప్పుడు ఏదైతే నీకు నేనుగా వ్యక్తమవుతోందో అదే దేవుడు అనుకోవటం అటువంటిదే అని చెప్పారు.

మనస్సు ఉంటే జపం, మనస్సు ఉంటే ధ్యానం మనోమూలం తెలిసిన వాడికి మనస్సు అనేది లేదు అని తెలుస్తుంది. ఈ పద్ధతి నీకు నచ్చకపోతే నీకు ఇష్టమైన భగవంతుని రూపమును నిరంతరము చింతించు. నిరంతరము చింతించాలంటే మీరు చింతించే వస్తువు యొక్క గొప్పతనం, విలువ మీకు తెలియాలి. మీరు దేనినైతే తెలుసుకోవాలి అనుకొంటున్నారో దాని గురించి రోజులతరబడి శ్రద్ధగా శ్రవణం చేయాలి. అలా శ్రవణం చేస్తేనేగాని నీకు భగవంతుని పట్ల విశ్వాసం కలుగదు. భగవంతుని మీద విశ్వాసం కలగటం అంటే సామాన్యమైన విషయం కాదు. ఒక మానవుడికి ఎన్ని చెడు అలవాట్లు ఉన్నా భగవంతుడు ఉన్నాడు అని సజీవమైన విశ్వాసం కలుగదు. భగవంతుని మీద విశ్వాసం కలగటం అంటే సామాన్యమైన విషయం కాదు. ఒక మానవుడికి ఎన్ని చెడు అలవాట్లు ఉన్నా భగవంతుడు ఉన్నాడు అని సజీవమైన విశ్వాసం ఉంటే వాడు తరించబడతాడు అని భగవంతుడు చెప్పాడు. వాడికి ఉన్న

ఉంటాయి. నీలో ఉన్న దోషములను, జన్మజన్మల నుండి మోసుకొని వస్తున్న అలవాట్లను ఆ పసరును అంతా గురువు కక్కిస్తాడు ఎందుచేతనంటే ఆ పసరు అంతాపోతేగాని నీ హృదయంలో ఉన్నవస్తువు నీకు అందదు. ఇది అంతా కక్కించేటప్పుడు గురువు నిన్ను బాధ పెడుతున్నాడు అని నీకు అనిపించవచ్చును. కాని నీ లోపల ఉన్న ఆనందము నీకు ఎరుకపడేటట్లు చేయటానికే ఈ పనులన్నీ గురువు చేస్తాడు. చేసిన మంచి వూరికే పోదు, విన్న మంచి విషయాలు వూరికే పోవు, ఏదో జన్మలో అవి ఫలితాన్ని ఇచ్చి తీరతాయి. భక్తి లేకుండా, శ్రద్ధ లేకుండా ఈ మాటలు విన్నా కూడా కొంత కాలానికి ఈ మాటలు పని చేస్తాయి, అధ్యాత్మిక ప్రగతికి సహకరిస్తాయి. నీవు మంచి చేసినా, చెడు చేసినా అది నీకు అనుభవంలోనికి వచ్చే వరకూ నిన్ను వెంటాడుతూనే ఉంటాయి. కాని ఇవి రెండు కూడా మనస్సుకే పరిమితం.

కొంత మందికి అన్ని గొడవలు కావాలి, ధ్యానం చేస్తున్నాము అంటారు. ఇతరుల గొడవలలోనికి వెళుతూ ఉంటే ధ్యానం చేయటం లేదు అని అర్థం. మన గొడవలు మనం చూసుకోలేక పోతున్నాము. ఇంక ఇతరుల గొడవలుమనకు ఎందుకు? నీకు ధ్యానం కుదిరితే నీమనస్సు బయట విషయాలు పట్టించుకోదు, దాని అన్వేషణలో అది నిమగ్నమవుతుంది. సముద్రంలో కలిసిన తరువాత నది ఏ విధంగా తన నామరూపములను పోగొట్టుకొంటుందో అలాగే ఎవడైతే తన నామ,రూపములను పో గొట్టుకొన్నాడో వాడికి జ్ఞానం కలుగుతుంది. ధ్యానం చేసేటప్పుడు కళ్ళు మూసుకోమంటారా, తెరుచుకోమంటారా అని అడుగుతున్నారు. అసలు నీకు ధ్యానం కుదురుతోందో, లేదో చూసుకో, కళ్ళు మూసుకోవటం, తెరుచుకోవటం కాదు. ధ్యానంకుదురుతూ ఉంటే కళ్ళు మూసుకొన్నా, తెరుచుకొన్నా ఒకటే, ధ్యానం వలన నీ మనస్సు హృదయం వైపుకు వెళుతోందా, దేవుడు ఉన్న చోటుకు వెళుతోందా లేదా అనేది చూసుకో. కళ్ళు మూసుకోవటం, తెరుచుకోవటం అనేది అప్రధానమైన విషయం. కళ్ళు తెరిచి ఉంచినపుడు మనస్సు హృదయాభిముఖంగా వెళ్ళటం లేదు అనుకోండి కళ్ళు మూసుకోండి. లోపల జరిగేదిచూసుకోండి. గుడిలోనికి వెళ్ళినప్పుడు ఒక సారి కళ్ళు మూసుకొంటాము ఎందుకు? ఆ దేవుడు మన హృదయంలోనూ ఉన్నాడు కళ్ళు మూసినా ఆయనే, తెరిచినా ఆయనే కళ్ళు తెరిస్తే గుడిలో దేవుడు. కళ్ళు మూసుకొంటే హృదయంలో ఉన్న దేవుడు.

మనం లోపల శక్తిని పెంచుకోవాలి, జ్ఞానాన్ని పెంచుకోవాలి. బయటకు అందరిలాగే కనబడాలి. మనస్సు అణిగినప్పుడు శాంతి వస్తుంది అది నిజమైన శాంతి అనుకోవద్దు. సత్వగుణంతో ఉన్నప్పుడు కూడా శాంతిగా ఉంటుంది. మరలా రజోగుణం వచ్చినప్పుడు ఆ శాంతి పోతుంది దేహబుద్ధి నశించే వరకూ జాగ్రత్తగా ఉండాలి. నిజమైన శాంతిలో స్వేచ్ఛ, శక్తి ఉంటుంది. ధ్యానం చేయాలంటే ముందునీ మనస్సులో గాబరా లేకుండా చూసుకో. మనస్సు నిర్మలంగా, నిశ్చలంగా ఉండేటట్లు చూసుకో భగవంతుని సంకల్పమే నీ సంకల్పముగా చేసుకొంటే, భగవంతుని ఇష్టమేనీ ఇష్టంగా చేసుకొంటే నీ మనస్సు నిర్మలమై, నిశ్చలమై తనంతట తానుగా అణిగిపోతుంది. దేని ప్రకాశము వలన ఈ సృష్టి అంతా నీ కళ్ళకు కనబడుతోందో దానిని ధ్యానం చేయమని గాయత్రి మంత్రంతో చెప్పాడు. ఒక మహాగురువునుగాని, ఒక అవతారపురుషునిగాని ధ్యానం చేయవచ్చు. ఎవరి పరిసరాలలో నీకు శాంతి కలుగుతోందో, ఎవరి సమక్షంలో ఉన్నప్పుడు నీకు జ్ఞానం సంపాదించాలనే కాంక్ష కలుగుతోందో వారిని గురువుగా తీసుకోవచ్చు అందరూ గురువులు అవ్వలేరు. అది ఈశ్వర నిర్ణయం.

విశ్వాస బలమే వాడిని తొందరగా ఉద్ధరిస్తుంది. ధ్యానం చేయటం వలన ఆనందం కలుగుతోంది కాని మనస్సు ఎప్పుడూ విషయముల వైపు పరుగెడుతోంది, ధ్యానం వైపుకు వెళ్లటం లేదు ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. మాయ ఎక్కడ ఉంది అంటే మానవుడికి ఏ తలంపు వచ్చిందో ఆ సమయంలో అది ఒక్కటే నిజం అనిపిస్తుంది. మీకు జిన్ను తినాలి అనే తలంపు వచ్చింది అనుకోండి. అప్పుడు ప్రపంచం లేదు, దేవుడు లేడు అది ఒక్కటే నిజం అనిపిస్తుంది. మనం ధ్యానం బాగా చేసేవారితో సహవాసం చేయటం వలన మనస్సుకు ధ్యానం యొక్క రుచి తెలుస్తుంది. బాగా ధ్యానం చేస్తూ ఉంటే తెలివి తక్కువ వారు తెలివైన వారు అవుతారు, చెడ్డవారు మంచి వారు అవుతారు అన్నారు భగవాన్. ధ్యానం వలన మీ మనస్సు నిర్మలం అవుతుంది, ఏకాగ్రత కలుగుతుంది. ధ్యానం వలన మనస్సు అణుగుతుంది. తలంపు వాసనలో నుండి వస్తుంది. ఆ వాసన మన పూర్వజన్మలో మనం చేసిన కర్మల నుండి వస్తుంది. దేవుడిని ఎప్పుడూ విమర్శించవద్దు. ఏరకమైన కర్మానుభవం మీకు కలగాలో ఆ రకమైన దేహం మీకు ఇచ్చాడు. అలా ఉంటే బాగుంటుంది, ఇలా ఉంటే బాగుంటుంది అని పూర్వజన్మలలో అనుకొంటారు అటువంటి దేహమే మీకు ఇస్తాడు. అది బాగా లేదు అని ఇప్పుడు మీకు అనిపిస్తుంది. అలా ఉంటే బాగుండును, ఇలా ఉంటే బాగుండును అని ఉహించుకొనే బదులు భగవంతుడు చెప్పినట్లు నడుచుకొంటే ఆయనలో ఐక్యమవుతాము.

మనం ఏదైతే కాదో దాని గురించే నిరంతరము ఆలోచిస్తున్నాము. కాని దాని గురించి ఆలోచిస్తే ఏదైతే అవునో అది నీకు ఎలా తెలుస్తుంది. నీవు శరీరము కాదు, మనస్సు కాదు, అహంకారము కాదు, నీ అలవాట్లు నీవు కాదు. కాని నీవు శరీరం గురించి, మనస్సు గురించి, నీ అలవాట్లు గురించి ఆలోచించుకొంటున్నావు. ఈ దేహమే నేను, మనస్సు నేను, అహంకారము నేను, భోగమే నేను అనుకొన్నంత కాలము ఎలా తరిస్తావు? అందులోనుండి ఎలా బయటకు వస్తావు? నీవు ఏదైతే అవునోదాని గురించి ఆలోచిస్తే, దానిగురించే ధ్యానిస్తే అది నీకు తెలుస్తుంది. నీవు కాని దాని గురించి ఆలోచిస్తే నీవు కోటి జన్మలు ఎత్తినా ఒడ్డుకు రాలేవు. దైవవిచారణ చేస్తున్నాము అని మనము అనుకొంటాము కాని మనం చేసేది లోక విచారణ. ఆత్మ విచారణ పేరు మీద మనం చేసేది విషయవిచారణ. విషయవిచారణ వలన దేహబుద్ధి పెరుగుతుంది. అహంకారము యొక్క చేష్టలు ఎలా ఉంటాయి అంటే తన కంటిలో ఉన్న దూలాన్ని నలుసుగా చూస్తాడు, ఎదుటి వారి కంటిలో ఉన్న నలుసును దూలంగా చూస్తాడు అని యేసు చెప్పారు.

ధ్యానం చేయటం వలన ఎటువంటి శక్తి కలుగుతుందో అటువంటి శక్తి గురువు యొక్క సమక్షంలో నీకు కలుగుతుంది, మీ మనస్సు నిర్మలం అవుతుంది, దానికి ఆలోచించే శక్తి కలుగుతుంది. గురువు మాటలు చెప్పనక్కర లేదు. గురువు యొక్కమౌనం మిమ్మల్ని పవిత్రం చేస్తుంది. ప్రకృతి గుణాలను, వికారములను ఎన్ని జన్మల నుండి మోసుకొని తెచ్చుకొంటున్నావో. వీటిలో నుండి బయట పడినప్పుడు కదా నీలో ఉన్న శాంతి, ఆనందమునీకు తెలిసేది. ఈ మానసికస్థితిని ఎన్ని జన్మల నుండి పోగుచేసుకొంటున్నావో గురువుకు తెలుస్తూ ఉంటుంది. మీకు ఉన్న అలవాట్లు ఎన్ని జన్మల నుండి వస్తున్నాయో గురువు చూస్తూఉంటాడు. మీకు గురువు దొరకకపోతే, ఈశ్వరానుగ్రహం లభించక పోతే అలవాట్లు బలపడిపోతూ ఉంటాయి, పునర్జన్మ కారణాలు పెరిగిపోతూ